విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: జై జవాన్ ఫౌండేషన్ వాకర్స్ 2020 టీం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన ఆనందపురం గ్రామంలో గల 24 కాలనీల్లో 100 మంది పేద పిల్లలకు నోట్ పుస్తకాలు, స్టేషనరీని పంపిణీ చేశారు. ఎస్ఐ శ్యామ్ సుందర్, జర్నలిస్ట్ డబ్బీరు విజయ కుమార్‌లు హాజరై వీటిని అందించారు. ఈ సందర్భంగా జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కుప్ప రాజశేఖర్ టీమ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్‌కు, జర్నలిస్టు డబ్బీరు విజయకుమార్ కు ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ 2020 టీం ప్రెసిడెంట్ బివిఎస్ శేఖర్, సెక్రటరీ నాగేశ్వరరావు, ట్రెజర్ జి.రామ్ నాయుడు, వి.మధుసూదన్‌రావు, జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, సెక్రటరీ ముడసల కార్తీక్, ట్రెజరీ కుప్ప రామలక్ష్మి, మెంబర్స్ ఈ మంది శ్రీనివాసరావు, కుప్ప శ్రీను, కుప్ప లోకేష్, కుప్ప అప్పారావు, కుప్ప దుర్గారావు, శ్రీను వంశీ, విష్ణు, పీతల శ్రీను, రమణ, బంగారు రాజు, సాయి, గణేష్ రాజు పాల్గొన్నారు.

కాఫీ రైతులకు బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - అరకులోయ: మండలంలోని సుంకరమెట్ట వారపు సంతలో ఆదివారం గిరిజన కాఫీ రైతుల సంఘం గిరిజన సంఘం సంయుక్తంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 17న చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న మాట్లాడుతూ ప్రోత్సాహక నిధులు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ పరిధిలో గల 11 ఏజెన్సీ మండలాల్లో ఆర్గానిక్ కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయం కల్పించాలని అన్ని మండలాల్లో గిడ్డంగులు నిర్మాణం చేయాలన్నారు. జీసీసీ డిపో ద్వారా ఐటీడీఏ కాఫీ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లక్ష 50 వేల మంది కాఫీ రైతులకు 60 కోట్ల రూపాయలు బకాయి డబ్బులు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల అధ్యక్షులు జి.బుజ్జి బాబు, కాఫీ రైతుల మండల నాయకులు పి.నానిబాబు, కె.బుజ్జి బాబు, గిరిజన సంఘ నాయకులు కె.రామరావు పాల్గొన్నారు.

పేదోడి వైద్యానికి ముఖ్య భూమిక ఆక్సిజన్

విశాలాంధ్ర - డుంబ్రిగుడ: అనారోగ్యపరంగా పేదోళ్ల వైద్య చికిత్సలు అందిపుచ్చుకోవడంలో ఆర్థికపరంగా ఇబ్బందులు పడుతున్న వారికి అన్నివేళలా ఆదుకోవడానికి ఆక్సిజన్ ఆసుపత్రి రాత్రింబళ్లు చికిత్సలు అందించి వ్యాధిగ్రస్తులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి అందుబాటులో ఉంటుందని ఆక్సిజన్ ఆసుపత్రి వైద్యాధికారి విజయనగరంజి అన్నారు. మన్యవాసులు సకాలంలో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో మండలంలోని అరుపు సంత గ్రామంలోని స్థానికులు పలువురి సహాయ సహకారాలతో ఆక్సిజన్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని పోతంగి గ్రామపంచాయతీ శీలం గొంది గ్రామానికి చెందిన కుర్ర కొమ్ములు (36) అనే గిరిజనుడు కాలియా వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిని ఆశ్రయించిన ఆయనకు అధునాతన వైద్యాన్ని అందించినట్టు తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్యం అందిస్తున్నామన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆయన కోరారు.

దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

దళిత ప్రజాసంఘాలు డిమాండ్

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం జి.నగరం గ్రామంలో దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం జి.నగరంలో దళిత ప్రజా సంఘాల నాయకులు దళితులపై జనవరి 16వ తేదీన జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం దళిత నాయకులు మాట్లాడుతూ దళితులపై దాడి చేసిన వారిలో ఇద్దరిని మాత్రమే అరెస్టు చేసి ఊరుకున్నారని, మిగతా ఎనిమిది మందిని తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణ, నర్సీపట్నం దళిత సంఘం డివిజన్ నాయకులు చిట్ల చలపతిరావు, కెవిపిఎస్ కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, ఏఐఎం నర్సీపట్నం డివిజన్ నాయకులు కిదారి మల్లేష్, ఇతర దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

క్రీడల్లో వికసిస్తున్న 'కీర్తి'

విశాలాంధ్ర - కొయ్యూరు: మండలంలోని మారుమూల యు.చీడిపాలెం గ్రామానికి చెందిన గిరి క్రీడా కుసుమం దడాల కీర్తి ప్రసన్న బాక్సింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. వై.రామవరం ఏకలవ్య పాఠశాలలో ఇంటర్ చదువుతున్న యు.చీడిపాలెం పంచాయతీ సర్పంచ్ దడాల రమేష్ శిరీష దంపతుల కుమార్తె కీర్తి ప్రసన్న బాక్సింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తోంది. డిసెంబరు నెలలో విజయవాడలో జరిగిన ఈఎంఆర్ఎస్ థర్డ్ నేషనల్ స్పోర్ట్స్ మీట్ బాక్సింగ్‌లో సిల్వర్ పతకం సాధించిన కీర్తి ప్రసన్న గత నెలలో రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 స్కూల్ ఫెడరేషన్ ఆఫ్ బాక్సింగ్ కాంపిటేషన్ 63-66 క్యాటగిరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. త్వరలో తిరుపతి వేదికగా జరగనున్న నేషనల్ బాక్సింగ్ స్పోర్ట్స్ మీట్‌కు విద్యార్థిని ఎంపికైంది. తక్కువ సమయంలోనే జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినిని పలువురు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. విద్యార్థిని ఆసక్తిని గుర్తించి ఆర్థికంగా సహకరిస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ శ్రీపాద రామకృష్ణకు, పోటీలకు తీర్చిదిద్దుతున్న పిడి కృష్ణకుమారి, పీఈటీ బాబురావు నేషనల్ బాక్సింగ్ కోచ్ హనుమంత్ నాయక్‌లకు విద్యార్థిని కీర్తి ప్రసన్న ఆమె తల్లిదండ్రులు రమేష్ శిరీషలు కృతజ్ఞతలు తెలిపారు.

మాఘ పూర్ణిమకు పోటెత్తిన జనం

విశాలాంధ్ర - రాంబిల్లి: మండలంలో గల సముద్ర తీర ప్రాంతాలైన వాడ రాంబిల్లి, వెంకయ్య పాలెం, లోవపాలెం గ్రామాలలో గల సముద్ర తీర ప్రాంతంలో ఆదివారం మాఘ పూర్ణిమ సందర్భంగా వేలాది మంది భక్తులు స్నానాలు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించారు. సీఐ ఎస్ కె.గఫూర్ పర్యవేక్షణలో ముగ్గురు ఎస్సైలు, సిబ్బందితో కలిసి మొత్తం 50 మందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎక్కడా ఎటువంటి అవాంతరాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు.

టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు కృషి

విశాలాంధ్ర - కె.కోటపాడు: ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆర్థిక శాస్త్ర నిపుణులు డా.వేపాడ చిరంజీవిరావు గెలుపునకు కృషి చేస్తామని మాడుగుల నియోజకవర్గ టీడీపీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. మేధావి వర్గానికి చెందిన చిరంజీవిరావును టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎంపిక చేయడంపై పైలా హర్షం వ్యక్తం చేశారు. చిరంజీవిరావు విజయానికి తన వంతు సహకారం అందిస్తానని, మాడుగుల నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

అప్పన్నను దర్శించుకున్న ఏడీసీ

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కె.రామచంద్ర మోహన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి, అధికారులు ఘన స్వాగతం పలికి పూలమాల వేశారు. తొలుత వీరు కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడా ప్రదక్షిణ చేశారు. వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి స్వామివారి వస్త్రముతో సత్కరించి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి నరసింహరాజు ప్రసాదాలను అందజేశారు.

ఆర్.ఎస్.ఎస్ మహానగర సాంఘిక్‌కు గాజువాక నాయకులు

విశాలాంధ్ర - గాజువాక సిటీ: ఆర్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ మైదానంలో జరిగిన మహానగర్ సాంఘిక్ కార్యక్రమానికి గాజువాక లంకా మైదానం వద్ద నుండి బస్సులో బైకుల్లో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. దేశం కోసం, ధర్మం కోసం నిస్వార్థంగా పనిచేసే వారంతా కలసి ప్రతిజ్ఞ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీను, గూటూరు శంకరరావు, అప్పలరాజు, తాతారావు, నాగేశ్వరరావు, అనకాపల్లి శ్రీనువాస్, రాజశేఖర్, చిరు తదితర యువకులు పాల్గొన్నారు.

54 కిలోల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర - పాయక రావు పేట రూరల్: ఏజెన్సీ నుంచి ఇతర ప్రాంతాలకు తరలి స్తున్న గంజాయిని పాయక రావుపేట పోలీసులు పట్టుకు న్నారు. మండలంలోని పిఎల్ పురం జంక్షన్ వద్ద ఎస్సై జోగారావు తన సిబ్బంది సహాయంతో వాహనాలు తనిఖీ చేస్తుండగా తునివైపు వెళ్తున్న అశోక లేలాండ్ గూడ్స్ యందు 54 కేజీలు గంజాయి ప్యాకెట్స్ పట్టుకున్నారు. ఈ కేసులో కర్ణాటక రాష్ట్రానికి చెందిన మజార్ పాష, తమిళనాడు రాష్ట్రానికి చెందిన అరవింద స్వామిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ అప్పలరాజు తెలిపారు.

ఘనంగా ఉమా నీలకంఠేశ్వర ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - గోపాల పట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు ఆర్.ఆర్.వి.పురంలో శనివారం శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి 29వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ బెహరా భాస్కర్‌రావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ జత్తాడ చంద్రశేఖర్, కార్యదర్శి ఇల్లపు రమణ, కోశాధికారి గొన్నా బత్తుల రాజు, అక్కిరెడ్డి నాగరాజు, నరసింగరావు, కరణం కన్నారావు పాల్గొన్నారు.

విహారయాత్రలతో ఒత్తిడి దూరం

విశాలాంధ్ర - మల్కాపురం: నిరంతరం చదువుతో, పరీక్షలతో, వివిధ పోటీలతో వున్న విద్యార్థులకు ఒత్తిడి నివారణగా విహారయాత్రలు ఎంతగానో ఉపకరిస్తాయని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు విశాఖలోని శిల్పారామం, భీమిలి కైలాసగిరి, బీచ్ రోడ్డు తదితర ప్రదేశాలను సందర్శించి, ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. విహారయాత్రను డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జానీస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి.పి.రాజు, సలోమి, భాగ్యలక్ష్మి, అనసూయ, అబిదా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర - జి.మాడుగుల: జి.మాడుగుల పెదలోచలి పంచాయతీ గొడుగుమామిడి గ్రామంలో సమర సేత సేవ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల విగ్రహాలు ప్రతిష్ట, కళ్యాణం, భజన కార్యక్రమం గ్రామస్తులు సమక్షంలో జరిగింది. బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు, కేంద్ర కాఫీ బోర్డ్ మెంబర్ కురుసా ఉమామహేశ్వరరావు హిందువులు సంప్రదాయం, సాంస్కృతిక, ధర్మంపై వివరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జ్ కురుసా రాజారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ లకే బాలయ్య దొర, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, బీజేపీ మండల యువ మోర్చా అధ్యక్షులు పాంగి సురేష్, వనవాసి కళ్యాణ్ ఆశ్రమ పాల్గొన్నారు.

జీ20 సదస్సు ఏర్పాట్లు పక్కాగా జరగాలి

పురపాలక శాఖ సీఎస్ శ్రీలక్ష్మి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖ నగరంలోని అంతర్జాతీయ స్థాయిలో మార్చి నెలలో జరుగబోవు జి-20 సదస్సునకు చేపట్టవలసిన అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని విశాఖ నగరానికి విచ్చేసిన రాష్ట్ర మునిసిపల్ శాఖ కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె, జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సంపత్, ఎ.పి. గ్రీన్ కార్పొరేషన్ ఎం.డి. రాజశేఖర రెడ్డి, డైరెక్టర్ అఫ్ కల్చర్ మల్లిఖార్జున, వి.ఎం.ఆర్.డి.ఎ. జాయింట్ కమిషనర్ వి.రవీంద్రలతో కలసి నగరంలో గల పలు ప్రధాన రోడ్ల నందు, సముద్ర తీర ప్రాంతాలలో పర్యటించారు. ఈ పర్యటనలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జి-20 సదస్సునకు దేశ విదేశాల నుండి అధిక సంఖ్యలో అతిధులు, ప్రతినిధులు విశాఖ నగరానికి విచ్చేయుచున్నందున, విశాఖపట్నం ప్రత్యేకతను, సంస్కృతిని కనబరిచేటట్లు అద్భుతంగా వివిధ ఆకృతులతో కూడిన బొమ్మలతో, అలంకరణలతో, విద్యుత్ దీపాలంకరణలతో, రంగు రంగుల మోడరన్ పెయింటింగ్‌లతో, కల్చర్ ఆర్ట్‌లతో, వివిధ ఆకృతులతో కూడిన మొక్కలు - చెట్లత ఆకర్షితంగా ఈ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆమె ఆదేశించారు. నగరంలో వివిధ ప్రదేశాలందు అందమైన మొక్కలను ఏర్పాటు చేయవలసిందిగా ఎ.పి. గ్రీన్ కార్పొరేషన్ ఎం.డి. రాజశేఖర్ రెడ్డిని ఆమె ఆదేశించారు. ఈ పర్యటనలో జివిఎంసి ప్రధాన ఇంజనీర్, అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి కెఎస్ఎల్జి శాస్త్రి, పట్టణ ప్రణాళికాదికారి సురేష్, డిప్యూటీ డైరెక్టర్ అఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరరావు, పర్యవేక్షక ఇంజినీర్లు సత్యనారాయణ రాజు, వేణుగోపాల్, శ్యాంసన్ రాజు, డిసిపిలు నరేంద్ర రెడ్డి, పద్మజ, సంజీవ్ రత్నకుమార్, ఎ.సి.పి. వెంకటేశ్వరరావు, ఎ.ఎం.ఒ.హెచ్. డాక్టర్ ఎన్ కిషోర్, తదితర అధికార్లు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ పెందుర్తి ఏరియా నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - పెందుర్తి: ఏఐవైఎఫ్ పెందుర్తి ఏరియా నూతన కమిటీ ఎన్నిక ఆదివారం గిరి ప్రసాద్ నగర్ 2, భగత్ సింగ్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి విశాఖ జిల్లా కన్వీనర్ వై.రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరై యువకుల నుద్దేశించి మాట్లాడుతూ అఖిల భారత యువజన సమాఖ్య దేశంలోని యువకుల హక్కుల కోసం, భవిష్యత్తు కోసం 1959 మే 3న ఢిల్లీ కేంద్రంగా పురుడుపోసుకుందని తెలిపారు. ఆనాటి నుంచి నేటి వరకు దేశంలో మాదక ద్రవ్యాలు, యువకుల జీవితాలు నాశనం చేస్తున్న మాఫియా గ్యాంగ్‌లకు వ్యతిరేకంగా పోరాడుతోందని చెప్పారు. ఉద్యోగాలు కల్పనలో ప్రభుత్వాలు విఫలమైనప్పుడల్లా ఏన్నో వీరోచిత పోరాటాలు నడిపిన ఏకైక సంఘం ఏఐవైఎఫ్ అని కొనియాడారు. అనంతరం పెందుర్తి ఏరియా కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా ఆర్.పవన్ కుమార్, కార్యదర్శిగా ఎన్.లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులుగా వి.సురేష్, సాయి, దుర్గా ప్రసాద్, సుబ్బు, క్యాషియర్‌గా ఎం. రాజు, మరో ఆరుగురిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వేపగుంట, గిరిప్రసద్ నగర్ -2 కాలనీల యువకులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

విశాలాంధ్ర - నాతవరం: రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రెండో రోజు ఆదివారం నాతవరం మండలం చమ్మచింత పంచాయతీ శివారు పొట్టినాగేంద్రపాలెం, కురువాడ గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును వివరించడంతో పాటు బుక్‌లెట్‌ను అందజేశారు. అనంతరం నాడు నేడు పనుల్లో భాగంగా అభివృద్ధి చేసిన పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపిపిలు పైల సునీల్, మైనం గోపి, మైనం భాస్కర్‌బాబు, గ్రామ సర్పంచ్ వెలగాడ కొండబాబు, పంచాయతీ నాతవరం ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, గన్నవరం కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు వరహాలబాబు, వైయస్సార్ యూత్ నాయకులు బండారు నాయుడు, గవిరెడ్డి కృష్ణంరాజు, మండల సచివాలయ కన్వీనర్ అడిగర్ల నాయుడుబాబు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు శెట్టి నూకరాజు, గొలుగొండపేట సర్పంచ్ మిరపల రమణ, పోలిరెడ్డి రాజు, షేక్ రజాక్, మండల యూత్ కార్యదర్శి వై.సందీప్ పాల్గొన్నారు.

జనసంద్రమైన రేవుపోలవరం తీరం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మాఘమాసం పౌర్ణమి నాడు సముద్ర తీరంలో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఆదివారం నర్సీపట్నం, కోటఉరట్ల, నక్కపల్లి, యస్.రాయవరం తదితర మండలాల నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. భక్తులు పుణ్య స్నానాలు చేసి కొండపై ఉన్న లక్ష్మి మాధవస్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరం, తాగునీరు సరఫరా చేశారు. అడ్డురోడ్డు నుంచి రేవుపోలవరం వరకు కొందరు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. నర్సీపట్నం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. లక్ష మంది పైగా భక్తులు వచ్చినట్లు అధికారులు అంచనా. నర్సీపట్నం డిఎస్పీ కె.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇద్దరు సిఐలు, 8 మంది ఎస్ఐలు 100 మంది సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. రేవుపోలవరం సమీపంలో వంతెన పై బస్సు ఆగిపోయింది. దీంతో అరగంట పైగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో నక్కపల్లి సిఐ వి.నారాయణరావుకు సమాచారం వెళ్లడంతో అక్కడికి చేరుకుని సిబ్బంది సహాయంతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేశారు.

లబ్ధిదారులకు అందని జగనన్న చేదోడు

లేనిపోని నిబంధనలతో 60 శాతం మంది లబ్ధిదారులకు అందని వైనం

విశాలాంధ్ర - రావికమతం: మండలంలో చేదోడు పథకాన్ని సుమారు 60 శాతం మంది లబ్ధిదారులు పొందలేకపోయారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ చేదోడు పథకంలో అనేకమంది రజకులు, టైలర్స్, నాయి బ్రాహ్మణులు, మొదలగు వారందరూ చేదోడు పథకం ద్వారా ప్రతి ఏడాది పదివేల రూపాయలు ఆర్థిక సాయం పొందేవారు. అయితే ఈ ఏడాది రావికమతం మండలంలో నూటికి 60 మంది ఈ పథకాన్ని పూర్తిగా కోల్పోయారు. జిల్లాలో అన్ని మండలాలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులు ఈ పథకాన్ని పొందగా ఒక్క రావికమతం మం డలంలో ఈ పరిస్థితి నెలకొనడం పట్ల పలు విమ ర్శలకు దారితీస్తుంది. లబ్ధిదారులు రెన్యువల్ చేయిం చుకోవడానికి రెండు మూడు రోజులు కాలపరిమితి విధించి ఆ రెండు మూడు రోజుల్లోనే క్యాస్ట్ సర్టిఫికెట్, ఇన్కమ్ సర్టిఫికెట్, లేబర్ సర్టిఫికేట్, మొదలగు ధ్రువపత్రాలన్నీ పాతవి పనికిరావని లేటెస్ట్‌గా చేయించుకొని కొత్తవి సచివాలయానికి సమర్పించాలని నిబంధనలు విధించడంతో పథకం పొందలేక పోయారు. ఇది అధికారుల లోపమా? లేక ఏదో రకంగా లబ్ధిదారులను తగ్గించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇటువంటి షరతులు విధిస్తుందా ? లేక ఇచ్చిన కాల పరిమితిలో అధికారులు ఈ పనులను పూర్తి చేయలేకపోవడం వలన లబ్ధిదారులు ఈ పథ కాన్ని కోల్పోయారా? అన్న దానిపై పలు అను మా నాలు వ్యక్తం అవుతున్నాయి. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు, స్పందించి ఇంతవరకు ఇచ్చిన చేదోడు పథకం ఈ ఏడాది ఎందుకు తప్పించారు అని పలు గ్రామాలకు చెందిన రాము, లక్ష్మి, దేవి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సబ్ జైల్‌ను డీఐజీ రవికిరణ్ తనిఖీ

విశాలాంధ్ర - యలమంచిలి: పట్టణంలో గల సబ్ జైలును ఆంధ్ర రేంజ్ డీఐజీ ఎమ్.ఆర్.రెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో జిల్లా ఉపకారాగార అధికారి బి.కృష్ణారావు డీఐజీతో పాటుగా ఉన్నారు. ఈ సందర్భంగా జైలులో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేసి జైలు పరిసరాలను గమనించారు. జైలులో ఖైదీలకు పెడుతున్న ఆహార పదార్థాలు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె.గఫూర్, పట్టణ ఎస్సై కె.పాపినాయుడు, ట్రాఫిక్ ఎస్సై డి.ఈశ్వర్రావులు మర్యాదపూర్వకంగా డీఐజీ రవికిరణ్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో జైలర్ రాజు, సబ్ జైలర్ జి.కనకరాజులు ఉన్నారు.

శ్రీ మోదకొండమ్మ తల్లి తీర్థ మహోత్సవం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండలంలోని ఎం.కోడూరు గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించి పూజలు నిర్వహించారు. శ్రీ మోదకొండమ్మ వారిని భక్తులు బంగారు వెండి ఆభరణములతో పూలమాలలతోనూ అలంకరించి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటలు నిర్వహించారు. ఆలయం వద్ద వైసీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు దంపతుల ఆధ్వర్యంలో అన్న సమారాధన చేపట్టారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

యువత సత్‌ప్రవర్తన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - సీలేరు: యువత సత్‌ప్రవర్తన కలిగి ఉండాలని సీలేరు ఎస్సై రామకృష్ణ సూచించారు. ఆదివారం జికెవీధి మండలం ధారకొండ వారపు సంతలో వాహన తనిఖీలు నిర్వహించి, అనుమానస్పద వ్యక్తుల కదలికలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ విద్యను అలవర్చుకోవాలన్నారు. బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించే బాధ్యత యువతదేనన్నారు. గ్రామాల్లో అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించవద్దని ఆయన సూచించారు.

మంచినీటి సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని పెద్దకోట పంచాయతీ పరిధి తోముకోట గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కరించాలని అనంతగిరి గిరి జన సంఘం మండల అధ్యక్షుడు కొండలరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం తోముకోట గ్రామాన్ని సందర్శించి అక్కడ ప్రజల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. తాగునీటిని అనేక ఇక్కట్లు పడుతున్నారని వెంటనే అధికారలు స్పందించి మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నీ

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని తీగల వలస పంచాయితీ ఓలుబెడ్డా గ్రామం తూర్పు కనుమలలో అత్యంత ఎత్తైన శిఖరంగా గుర్తింపు పొందిన సీతమ్మ పర్వతం (జెండాకొండా)లో కొలువైన శ్రీ సీతమ్మ తల్లి మహోత్సవాల సందర్భంగా ఈ నెల 7వ తేది నుంచి డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు జానకి, రాంబాబు, సాదులు తెలిపారు. 6వ తేది నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. మొదటి బహుమతి 20 వేలు, ద్వితీయ 10 వేలు, తృతీయ 5 వేలు బహుమతులు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. 300 రూపాయలు ప్రవేశరుసుం చెల్లించి టోర్నీలో పాల్గొనాలన్నారు. వివరాలకు 9398442479, 9381359434ను సంప్రదించాలని కోరారు.

పశువైద్యాధికారిగా రామ్మోహన్‌రావు

విశాలాంధ్ర - మాకవరపాలెం: పశువైద్యాధికారిగా రామ్మోహనరావు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడి వైద్యుడు బదిలీ అయి ఏడాది పైగా అయింది. దీంతో ఇప్పటి వరకు రాచపల్లి వైద్యాధికారి ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. అయితే ఈ స్థానంలో రామ్మోహనరావును నియమించడంతో ఆయన విధుల్లో చేరారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టును అడ్డుకొని తీరుతాం

టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర - చింతపల్లి: గిరిజనులకు నష్టం కలిగించే హైడ్రోపవర్ ప్రాజెక్టు అనుమతులను వైసీపీ ప్రభుత్వం ఉప సంహరించుకోవాలని టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కె.పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షుడు అంద్రాబు లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వరి, ఈశ్వరమ్మ హాజరై మాట్లాడారు. 2015 డిసెంబర్‌లో ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి చింతపల్లిలో జరిగిన బాక్సైట్ వ్యతిరేక ఉద్యమ బహిరంగ సభలో ఆనాడు గిరిజనులకు నష్టం కలిగించే ప్రాజెక్టులు, గనులు తవ్వబోనని హామీలు గుప్పించి నేడు అదే జగన్మోహన్ రెడ్డి అధికార మదంతో గిరిజనులకు నష్టం వాటిల్లే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చి కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గొందిపాకల మాజీ సర్పంచ్ జనకాని రామారావు, టీడీపీ సీనియర్ నాయకుడు కిముడు నారాయణరావు, అబ్బాయి నాయుడు, పాంగి రాము, షేక్ ఖాసిం వలి, రామకృష్ణ, శ్రీధర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు వి.వెంకట్, దేశగిరి సుఖ్ దేవ్, శెట్టి నాగేశ్వరరావు, రాజబాబు, సత్తిబాబు, సోమేష్, నాగభూషణం పాల్గొన్నారు.

జగనన్న గృహలబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర - పరవాడ: జగనన్న గృహాల నిర్మాణానికి ఇస్తున్న మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాదం డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణతో కలిసి పరవాడలో జగనన్న ఇళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిపోవడంతో పేదల సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇస్తున్న మొత్తం పునాదికే సరిపోతుందని, మిగతా ఇళ్ల పూర్తి కావాలంటే కనీసం ఏడు లక్షల వరకు ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జగనన్న గృహ లబ్ధిదారులకు రూ.5లక్షలతో పాటు ఇసుక, సిమెంటు, ఐరన్ ఉచితంగా ఇవ్వాలని, కాలనీల్లో మౌళిక సదుపాయలు కల్పించాలని డిమాండ్ చేశారు.

IN THE HON'BLE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1278/2021

Between:
STATE BANK OF INDIA, Maharanipeta Branch, Visakhapatnam Rep. by its Branch Manager ...Plaintiff
And
Smt. Yerramsetty Surya Nukita Ratnam & another ...Defendants

SUMMONS

To,
D-1: Smt. Yerramsetty Surya Nukita Ratnam, W/o.Pothuraju, Hindu, aged 49 years, R/at Flat No.106, D.No.45-57-23/6, Chanukya Towers, Narasimha Nagar, Visakhapatnam-24.
D-2: Sri Kancharla Chalapathi Rao, S/o.late Venkata Ramana, Hindu, aged 40 years, R/at D.No.38-20-47, 104 Area, Marripalem, Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against both of you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **17-02-2023** for your appearance. Therefore, you are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **17-02-2023** at **10:30 A.M** to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. SANKAR, Advocate.
Visakhapatnam, Cell: 9848955228

జీవీఎంసీ స్థాయి సంఘంలో 103 అంశాలు ఆమోదం

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం శనివారం స్టాండింగ్ కమిటీ ఛైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో నిర్వహించారు. స్థాయీ సంఘం అజెండాలో 100 అంశాలు, అనుబంధ(టేబుల్) అజెండాలో 5 అంశాలు. మొత్తంగా 105 అంశాలను పొందుపరచగా అందులో 103 అంశాలు ఆమోదం పొందాయని మిగిలిన 2 అంశాలకు (అంశం 27, 28) సంభందించి 2023-24 ఆర్థిక సంవత్సరంనకు గాను మెకానికల్ విభాగం యొక్క ఆపరేషన్ %ఆ% మెయింటినేన్స్ పద్ధతి ద్వారా జోన్-1 నందు 2 జివిఎంసి యొక్క 6 సిఎంటి కాంపాక్టర్ సొంత వాహనములను చెత్త తరలించు నిమిత్తము, జోన్-8 నందు జివిఎంసి యొక్క 6 సొంత వాహనములను మలేరియా విభాగం నందు నిర్వహించు నిమిత్తము స్థాయీ సంఘం వారి పరిపాలనాపరమైన ఆమోదము కొరకు పొందుపరచిన అంశాల యొక్క సమాచారంను పూర్తి వివరాలతో విశదీకరించి, నివేదికను తదుపరి స్థాయీ సంఘ సమావేశంలో పొందుపరచాలని సంబంధిత అధికారులను మేయర్ మరియు స్థాయీ సంఘం చైర్ పర్సన్ ఆదేశించారు. ఆమోదించిన 103 అంశాలకు సంబంధించి నగరంలో గల పలు వార్డుల నందు శ్మశాన వాటికలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయుట, కాంపౌండ్ వాల్ నిర్మించుట కొరకు, జరుగబోవు జి-20 సదస్సు నిమిత్తమై పలు ప్రధాన రహదారులలో రోడ్ల మరామత్తులు తదితర పనులకు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, జివిఎంసి కార్యదర్శి పి. నల్లనయ్య, ఎస్.ఇ. (మెకానికల్) వై. కృష్ణారావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, కార్య నిర్వాహక ఇంజనీర్లు, డి.సి.పి., ఎ.సి.పి. మహాపాత్రో తదితరులు పాల్గొన్నారు.

అపారిశుధ్యానికి నిలయంగా తయారైన "ఆంధ్రా కశ్మీర్"

విశాలాంధ్ర - చింతపల్లి: ఆంధ్ర కశ్మీర్ లంబసింగి పర్యాటక ప్రాంతం అపారిశుద్యానికి నిలయంగా తయారైంది. నిత్యం శీతల ప్రాంతంగా పేరొందిన పర్యాటక ప్రాంతం ఆంధ్ర కశ్మీర్ లంబసింగి, తాజంగి, చెరువుల వేనం తదితర ప్రాంతాల ప్రధాన రహదారులకు ఇరువైపులా, అదేవిధంగా వ్యవసాయ భూములలో (వరి పొలాలలో) అపారిశుద్యంతో పాటు మందుబాబులు మద్యం సేవించి ఆ సీసాలను పగులగొట్టడం వలన పాదా చారులు, గిరి రైతులకు ఇబ్బందులు తలెత్తుతు న్నాయి. మైదాన ప్రాంతాల నుంచి ఈ ప్రాంతానికి తరలి వస్తున్న పర్యాటకులు మైదాన ప్రాంతం నుంచి తీసుకువచ్చే ప్లాస్టిక్, వారు తిని, తాగి విచ్చలవిడిగా పడేసిన వ్యర్థాలు, వ్యవసాయ భూములు, వరి పొలాలలో తాగి పగలగొట్టిన సీసా పెంకులతో ఆ యొక్క భూములకు సంబంధించిన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అధిక సంఖ్యలో తరలివచ్చే పర్యాటకులు కాఫీ, మిరియాల తోటలను బహిర్భూమికి ఉపయోగించడం వలన తోటలలో పండ్లు ఏరుకునే సమయంలో సమస్యలు తలెత్తుతున్నాయి. వరి పొలాలలో దుక్కులు దున్ని దమ్ము చేసే సమయాలలో వగిలిన సీసా పెంకుల కారణంగా గిరి రైతులకు (కాళ్లకు సీసా పెంకులు గుచ్చుకుని) ప్రమాదం జరిగే పరిస్థితులు ఉన్నాయి. దీనివల్ల ఆ రైతులు అనారోగ్యానికి గురయ్యే

ప్రమాదం లేకపోలేదు. పర్యాటకం పేరిట వేసిన గుడారాలు, కాటేజీల యజ మానుల నిర్లక్ష్యం కారణంగానే ఇటువంటి పరిస్థితులు దాపురిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు, వ్యవసాయ, వరి పొలాలలో మద్యం సీసాలు పగలగొట్టకుండా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు, గిరి రైతులు కోరుతున్నారు.

యువగళానికి ప్రజాధరణ చూసి ఓర్వలేకనే వైసీపీ అడ్డంకులు

మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర - అరకులోయ: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం మహా పాదయాత్రకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక పలమనేరులో పాదయాత్రను అడ్డుకుని అడ్డంకులు సృష్టిస్తున్నారని అరకు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువ గళం మహా పాదయాత్రకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని యువగళం మహా పాదయాత్రకి రోజు రోజుకీ వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే జగన్ ప్రభుత్వం ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయని ఆ భయంతో జగన్ ప్రభుత్వం కొంత మంది అధికారులను, పోలీసులను చెప్పు చేతల్లో పెట్టుకున్నారని వైసిపి ప్రభుత్వం పాదయాత్రకు సహకరించకుండా పాదయాత్రకు అనేక ఆటంకాలు కలిగిస్తు విద్యుత్ కూడాను నిలిపివేశారన్నారు. అనుమతులు ఉన్న వాహనాలను సీజ్ చేశారని ఆయన తెలిపారు. పాదయాత్రకు సహకరిస్తున్న వాలంటీర్స్‌ను దాడి చేసి తీవ్రంగా గాయరిచారని ఇలాంటి దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్న వైసిపి ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రిగా చేయాలని ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం అధ్యక్షుడు అంటిపార్తి బుజ్జిబాబు,మండల ప్రధాన కార్యదర్శి తెడబరికి ఆనంద్,జిల్లా అధికార ప్రతినిధి జోగులు,రైతు కార్యదర్శి సారా దొన్ను,బిడ్డా లక్ష్మణ్, వైస్ సర్పంచ్ గాలి నరేంద్ర, అరకులోయ మాజీ వైస్ ఎంపీపీ పొద్దు. అమ్మన్న, కిల్లో. శ్యామ్,అరకు అసెంబ్లీ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు రత్నారాజు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజేషన్ సెక్రటరీ కిల్లో సాయిరాం, నాగేశవరరావు,రామి నాయుడు,మండల తెలుగు యువత అధ్యక్షుడు కిముదు కాలరాజు, టీడిపి యువ నాయకులు శ్యామ్, దన్నెకి రమేష్ టీడిపి నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు మల్కాపురం జాలరి వీధి వద్ద ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గతం ప్రభుత్వం హయాంలో మంజూరైన రేషన్ కార్డులు, పెన్షన్లు కొందరికి ఇప్పుడు రద్దు చేశారని గ్రామస్తులు విన్నవించడంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని త్వరలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేశ్, వార్డు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి, తెదేపా నాయకులు కాకి పోలిరెడ్డి, నాగల నూకరాజు, చింతలపూడి సత్యనారాయణ, జయశంకర్, పాసి చిన్న, నీలాపు జోగి తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: మండలంలోని పూడిపల్లి పంచాయతీ గొందూరు ఆర్ అండ్ ఆర్ కాలనీలో టిడిపి అగ్ర నాయకుల ఏడు మండలాల కేడర్ కార్యకర్తలు ఆధ్వర్యంలో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమం నిర్వహించారు. రంపచోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి, పార్టీ పరిశీలకుడు యర్రా వేణుగోపాల రాయుడు వైసిపి పార్టీ వైఫల్యాలను ఎండగట్టారు. పోలవరం నిర్వాసితులను నట్టేట ముంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. పార్టీ పరిశీలకులు ఎర్ర వేణుగోపాల్ రాయుడు మాట్లాడుతూ వైయస్సార్సీపీ జగన్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక ఆర్గనైజింగ్ కార్యదర్శి సంగం శ్రీకాంత్, దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి, మండల ప్రధాన కార్యదర్శి మట్ట మెహరు బాబా, రంపచోడవరం మండలం అధ్యక్షులు కారం సురేష్ బాబు, గంగవరం మండల అధ్యక్షులు పాము అర్జున్, మారేడుమిల్లి మండల అధ్యక్షులు గురుకు శేషుకుమార్, తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ మగాపు బాబురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోళ్ళ చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా పాల డబ్బాలు పంపిణీ

విశాలాంధ్ర - అరకులోయ: మండల కేంద్రంలో గల ప్రముఖ వెంకటేశ్వర మెడికల్ స్టోర్ ఆర్థిక సహాయంతో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర చేతుల మీదుగా పౌష్టికాహార లోపంతో తల్లి పాలకు దూరమైన 4నెలలు చంటి బిడ్డకు ఉచితంగా పాలడబ్బాలు అందజేశారు. దుంబ్రిగుడ మండలం కొర్రాయి పంచాయతీ పెద్ద అంజోడ గ్రామానికి చెందిన సమారెడ్డి భూమిక (18)కు పుట్టిన 4 నెలలు కుమారుడికి తల్లి పాలు అందక మరోవైపు ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతుండగా గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర వారి మిత్రులు వంతల ప్రసాద్‌ని ఆశ్రయించడంతో వెంటనే శ్రీనివాస్ మెడికల్ స్టోర్ సహాయం కోరగా తక్షణమే 1000 రూపాయలు ఖరీదైన పాలడబ్బాలు ఉచితంగా అందించారు. కిల్లో సురేంద్ర మాట్లాడుతూ పాడేరు ఏజెన్సీలో పౌష్టికాహార సమస్యలతో బాధ పడుతున్న బాలింతలు, పుట్టిన బిడ్డకు పాలు అందించలేని తల్లుల పిల్లలకు అంగన్వాడీల ద్వారా ఉచితంగా పాలడబ్బాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి పి.రామన్న తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన



విశాలాంధ్ర - కొయ్యూరు: సైబర్ నేరాలు రుణ యాప్‌ల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు సీఐ స్వామినాయుడు సూచించారు. మండలంలోని రాజేంద్రపాలెం వారపు సంతలో వివిధ గ్రామాల నుండి వచ్చిన గిరిజనులకు సైబర్ నేరాలపై సీఐ స్వామి నాయుడు ఆధ్వర్యంలో మంప ఎస్సై లోకేష్ కుమార్ అవగాహన కల్పించారు. నిరక్షరాస్యత కారణంగా సైబర్ నేరగాళ్ల వలలో త్వరగా చిక్కుకునే ప్రమాదం ఉందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. గంజాయి నాటు సారా వంటి వాటి జోలికి పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితబోధ చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రామచంద్రమ్మ అమ్మవారి పండగ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పరవాడ: అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచీపురుపల్లిలో ఈనెల 14న జరగనున్న గ్రామదేవత శ్రీ రామ చంద్రమ్మ అమ్మవారి పండగ వాల్ పోస్టర్‌ను స్థానిక సచివాలయం వద్ద శనివారం ఉత్సవ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు తదితరులు శనివారం ఆవిష్కరించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఘనంగా ఏర్పాట్లు జరుగు తున్నాయన్నారు. వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, సర్పంచ్ శివలంక లక్ష్మి, నాయకులు కూండ్రపు సీతారామయ్య, బురద రాజు, కె.తాతాజీ, ఎం.అప్పారావు, ఎస్ గౌతమ్, ఎం సుధాకర్, కె. అప్పారావు, ఆర్. రమణమూర్తి, వీరభద్రరావు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతల్లో తనిఖీ చేయాలి: సీపీఎం

విశాలాంధ్ర - మారేడుమిల్లి: మండలంలో జరుగుతున్న వారపు సంతల్లో అధికారులు తనిఖీలు చేయాలని సీపీఎం నాయకులు తహశీల్దార్‌కు వినతి అందించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ మారేడుమిల్లి మండలంలో జరుగుతున్న వారపు సంతల్లో అమాయక గిరిజనులను మోసం చేస్తూ నకిలీ వస్తువులు అమ్ముతున్నారని, తప్పుడు తూకాలు నిర్వహిస్తున్నారని, చనిపోయిన కోళ్లు, జబ్బులతో ఉన్న కోళ్లు, ఐస్‌లో పెట్టిన చేపలు అమ్ముతున్నారని వెంటనే తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈతపల్లి సత్యనారాయణ రెడ్డి, ఈతపల్లి సిరిమల్లి రెడ్డి, బట్ట మల్లు రెడ్డి, గంగిరెడ్డి చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మానవ సేవయే మాధవసేవ

విశాలాంధ్ర - దేవీపట్నం: ప్రజారోగ్యం సేవా దృక్పథమే ధ్యేయంగా దాదాపు నాలుగు దశాబ్దాలగా మానవ సేవయే ధ్యేయంగా గిరిజనులకు వైద్య సేవలు అందిస్తుందని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి వినిశ్చలానంద మహారాజ్ అన్నారు. ప్రతి ఆదివారం రంపచోడవరం శివారు సిరిగిందల పాడులో నిర్వహించే శ్రీ రామకృష్ణ గిరిజన సంచార వైద్య శాలకు విశేష స్థాయిలో రోగులు వచ్చి వైద్య సేవలు పొందారు. సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, డాక్టర్ జి.భాస్కర్, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ సంపత్ కుమార్, రామకృష్ణ మిషన్ రాజమండ్రి కమిటీ సభ్యులు ఎన్.దుర్గాప్రసాద్, రామకృష్ణ మిషన్ సేవ సమితి అనపర్తి సభ్యులు రామిరెడ్డి, శ్వేతా, రామ కృష్ణ మిషన్ క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమొను శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాఘ శుద్ధ పౌర్ణమి 38వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో వెల్లంకి గ్రామంలో శుభ లక్ష్మి నగర్‌లో పట్నాయకుని శుభలక్ష్మీ పేరంటాలు మాఘ శుద్ధ పౌర్ణమి 38వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ శుభ లక్ష్మి పేరంటాల ఉత్సవాలు శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగాయి. ట్రస్టు వ్యవస్థాపకులు పి.జానికేశ్వరావు, చైర్మన్ వి.వి.ప్రసాదరావు పట్నాయక్, ట్రెజరర్ పి.బాల గోవిందరావు ఆధ్వర్యంలో 500 మందికి అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అడ్వైజర్లు పట్నాయకుని సత్యనారాయణ, పట్నాయకుని ఉమా మహేశ్వరరావు, మరిపల్లి శంకరరావు, బగ్గా శ్రీనివాసరావు, మానాపురం సోమశేఖర్, మోహన్, జి.రవి హర శంకర్రావు పాల్గొన్నారు.

సారా బట్టీపై పోలీసులు దాడి

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలం జడ్డంగి పోలీస్ స్టేషన్ పరిధిలో వైకుంటపురం గ్రామ శివారు అటవీప్రాంతంలో సారా బట్టీలపై పోలీసులు దాడిజరిపి, సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1600 లీటర్ల బెల్లం ఊటను, ఇతర వంట సామగ్రిని, వంటపొయ్యిలను ధ్వంసం చేసినట్లు ఎస్సై షరీఫ్ తెలిపారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దాడిలో పిసిలు ప్రసాదరెడ్డి, దుర్గారావు, ఏపీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల ఆదేశాలు బేఖాతరు చేసి ప్రభుత్వ స్థలం ఆక్రమణ

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 93వ వార్డు, వేపగుంట రెవెన్యు, నాయుడుతోట సర్వేనెంబర్ 90లో ప్రభుత్వస్థలం మరోసారి ఆక్రమణకు గురైంది. బిఆర్టిఎస్ రోడ్డుకు ఆనుకుని గాయత్రీ ఆలయం పక్కన రెవిన్యూ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేసి సరికొత్త షెడ్డును ఆక్రమణదారులు దర్జాగా ఏర్పాటుచేసారు. గత ఏడాది నవంబర్ నెలలో ఈ స్థలం ఆక్రమణకు గురి కావడంతో స్థానికులు స్పందనలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పెందుర్తి రెవిన్యూ అధికారులు అక్కడ ఆక్రమణలు తొలగించి హెచ్చరికబోర్డును ఏర్పాటు చేశారు. అయితే ఇది జరిగి రెండు నెలలు గడవకముందే ఆక్రమణదారులు అదే స్థలంలో మరోసారి కొత్తగా రేకుల షెడ్డును ఏర్పాటు చేశారు. అలాగే భారీ ఎత్తున గ్రావెల్ వేసి స్థలాన్ని చదును చేశారు. ఇంత జరుగుతున్నా రెవిన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేపగుంట సర్వేనెంబర్ 90లో ఆక్రమణలు తొలగించి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు అడ్డగోలుగా ఇచ్చిన విద్యుత్తు కనెక్షన్ తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

కేంద్ర బడ్జెట్‌పై సీపీఎం నిరసన

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: 2023- 24 నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ప్రజలపై భారాలు మోపుతూ, కార్పొరేట్లకు వరాలు కురిపించే బడ్జెట్‌గా వుందని సీపీఎం ప్రజ సంఘాలు ఆధ్వర్యంలో ఆదివారం రాజవొమ్మంగిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం రంపచోడవరం జిల్లా కార్యవర్గసభ్యులు లోతా రామారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంత వాసులకు, 40 కోట్ల మంది కార్మిక వర్గానికి అన్యాయం చేస్తూ కనీస వేతనాల ప్రస్తావని గాని, నిత్యావసర సరుకుల ధరల నియంత్రణ గురించి గానీ, నూతన ఉపాధి కల్పన గురించి గాని, మూసివేసిన పరిశ్రమలను తెరిపించే ఆలోచన గాని చేయలేదన్నారు. విభజన హామీలు, ప్రత్యేక హెూదా, పోలవరం నిధులు కేటాయించకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరొకసారి అన్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు కొండ్ల సూరిబాబు, కె.జగన్నాధం, మేలిన రమేష్, జర్తా రాజు, వి.లోవరాజు, లోతా అర్జున్, జర్తా అబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర - సీలేరు: ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి గ్రామ పెద్దలు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని జికేవీధి మండలం సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వినోద్‌బాబు కోరారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాలలో గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకి నాడు నేడులో జూనియర్ కళాశాలకి రూ.21లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. ఇందులో రూ.5లక్షలతో కొత్త బోరు, మరుగుదొడ్ల మరమ్మత్తులు నిర్వహించామని, మిగతా నిధులతో మైదానం చదును, కళాశాల క్లాస్ రూమ్‌లు, ఆఫీసు రూమ్ మరమ్మత్తులు చేయాలన్నారు. వచ్చే ఏడాది నుంచి సిఈసి, హెచ్ఈసి గ్రూపులు ఇంగ్లీషు మీడియం తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని, అలాగే సైన్సు గ్రూపులు తేవాలంటే అదనపు తరగతి గదులు ల్యాబ్ రూమ్‌లు అవసరముందని,

అదనపు తరగతి గదులు నిర్మాణానికి అవసరమైన స్థలం మంజూరుకు సీలేరు గ్రామ పెద్దలు, సహాయ సహకారాలు అందిస్తే నిధులు మంజూరు వంటివి తమపై అధికార్లతో మాట్లాడి చర్యలు చేపడతామని తెలిపారు. జూనియర్ కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి పిల్లా సాంబమూర్తి, సర్పంచ్ కె.వల్లీప్రసాద్, డిసిసి కార్యదర్శి కారే శ్రీనివాస్, టీడీపీ నాయకులు చిటికెల రాము పాల్గొన్నారు.

మూఢనమ్మకాలు, గంజాయి, నాటసారాపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - అరకులోయ: అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పి సుమిత్ కుమార్ చేపట్టిన నీకోసం నీ పోలీస్ అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ డిజి బాబు ఆధ్వర్యంలో తెలుగు సినీ పరిశ్రమ నటులు హీరోలు శ్రీకాంత్, రాహుల్, హీరో రాజశేఖర్ కుమార్తే శ్రీ వాణి అలాగే కమెడియన్‌లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ చెడిపి మూఢనమ్మకాలు లాంటి వాటికి దూరంగా ఉండాలని అలాగే గ్రామస్థాయిలో నాటుసారా, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సినీ పరిశ్రమ హీరోలు హీరోయిన్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీడీసీ డీన్ సత్యనారాయణకు అభినందనలు

విశాలాంధ్ర - పరవాడ; ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన సీడీసీ(కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్) డీన్‌గా నియమితులైన ప్రొఫెసర్ సి.ఎస్.వి సత్యనారాయణరెడ్డికి గొన్నా విద్యా సంస్థ సెక్రెటరీ, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బీసీ స్టూడెంట్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొన్న హేమచంద్ నాయుడు అభినందనలు తెలిపారు. శనివారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిసిన హేమచంద్ నాయుడు శాలువాతో సత్కరించారు. ఇన్నాళ్లకు తగిన స్థానం లభించడం తనకు ఎంతో సంతోషంగా ఉందని హేమ్‌చంద్‌నాయుడు పేర్కొన్నారు.

వైయస్సార్ విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలం కొండలఅగ్రహారంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం వైయస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు రుత్తల వాసు, నాయకులు పాల్గొన్నారు.

శబరి నదిలో జారిపడి మహిళ మృతి

విశాలాంధ్ర - చింతూరు: మండలంలోని నిమ్మలగూడెం గ్రామానికి చెందిన సవలం ప్రత్యూష (30) అనే గిరిజన మహిళ శబరి నదికి బట్టలు ఉతకడానికి వెళ్లి శనివారం సాయంత్రం వెళ్లి గల్లంతయింది. ఈ విషయమై కుటుంబ సభ్యులు చింతూరు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ యాదగిరి, ఏఎస్ఐ మల్లికార్జున్, పోలీస్ సిబ్బంది శబరి నదిలో గాలింపులు జరిపి ఆదివారం మృతదేహాన్ని కనుగొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిర్వహించారు.

పెందుర్తి నల్ల క్వారీలో శివాలయం ప్రతిష్ట

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 96వ వార్డు, పెందుర్తి నల్ల క్వారీలో ఆదివారం ఉదయం నూతనంగా నిర్మించిన శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయంలో శివలింగం ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తి ప్రపత్తులతో జరిగింది. వేద పండితులు హెూమం జపాదులు నిర్వహించి శివలింగాన్ని ప్రతిష్టించారు. నిర్వాహకులు ఆహ్వానం మేరకు వైసీపీ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, ఆ పార్టీ పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు శరగడం చినప్పల నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శరగడం మాట్లాడుతూ ఈ ఆలయం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. శరగడం వెంట పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

విశాలాంధ్ర - చింతపల్లి: మండలంలోని ఎర్రవరం గ్రామంలో ప్రభుత్వం చేపట్టబోతున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ పార్టీ వ్యతిరేకమని, ఎంపీలు ద్వారా పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తుతామని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. భారత్ జోడు యాత్రకు సంఘీభావంగా ముందుగా పెంటపాడు గ్రామం నుంచి చింతపల్లి వరకు సుమారు 5 కిలోమీటర్ల భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరన్నపడాల్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన బహిరంగ సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మన్యంలో పంచాయతీ తీర్మానం, పీసా, గిరిజన చట్టాలను అతిక్రమించి ప్రభుత్వం అక్రమ మైనింగ్, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతుందని దీనిపై కాంగ్రెస్ పార్టీ ఉద్యమం చేపడుతుందన్నారు. రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి స్థానిక సంస్థలును నిర్వీర్యము చేసి వైకాపా ప్రభుత్వం వాటికి విలువ లేకుండా చేసిందన్నారు. రాష్ట్రంలో నియంతృత్వ, నిరంకుశ పరిపాలన కొనసాగుతుందని, సొంత పార్టీలో ఎమ్మెల్యేలకు రక్షణ లేదని వారి యొక్క ఫోన్లు ట్యాపింగులు జరుగుతున్నాయని చెప్పే పరిస్థితి నెలకొందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ గిరిజనులు కు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఉపాధి హామీ పథకం, రుణాల రద్దు, తదితర పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కొప్పుల రాజు, ఏపీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు శాంతకుమారి, జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు ,రుత్తల కృష్ణ ,గొంప గోవిందు, కిముదు దేవి, శ్రీనివాస్ రావు, కృష్ణపడాల్, చిరంజీవి, బాలరాజు, గురుమూర్తి, సూరిబాబు, రమణ, ఎల్లారావు, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు